మార్గో సోప్

ఇది ప్రత్యేకపద్ధతిలో తాయారుచేయబడినది దాని మహిమ వేద దీర్ఘ విశ్వక్రియలను పోగొట్టి చర్మరంధ్రము లోపల దాచ్చుకొనిపోయి చర్మమును పూర్తిగా శుభ్రపరచును మంచి సువాసన కలది అతి సున్నితమైన చర్మమునకుగూడ విరసాయమైనది

A CALCHEMICO PRODUCT

మద్రాసు ఆఫీసు: 5/149 బ్రాడ్వే. జి టి మద్రాసు

కథాస్వాతంత్ర్యం

కుటుంబగౌరవం

మళ్లీ కొండతీరే వచ్చింది సమస్య అందరికీ ఆశ్చర్యం, భయం ఆశోభించాయి. కాని, అయింట్లోని తేలియ్యరూ గూడా దాన్నిగురించి చర్చించలేదు అసలు, అది జరగనట్లూ, తనకేమీ తెలవనట్లూ నటించాలని ప్రతివారు శ్రమపడుతున్నారు

తెల్లవారే పాటికి దడులమీదుగానూ, కిటికీలగుండానూ, నీళ్ళ శాతుల వద్దా, ఇంకా అక్కడా యిక్కడా, అమ్మలక్క లంతా చెవులు కొరుక్కొని ముక్కుమీద వేలేసుకున్నారు అలా అది కొత్త "బహిరంగ రహస్యం" అయిపోయింది. ఐనప్పటికీ, అయింట్లోవారు మాత్రం తాలుతాగే పిల్లి మనస్తత్వంలో వున్నారు లేదా, యథార్థం చెప్పాలంటే, తేలుకుట్టిన దొంగలాగా గమ్మునిరోరు మూసుకుని వున్నారు

కాని, సూరయ్య తాతని మాత్రం యీ సమస్య చాలా వేధించి పెట్టింది మనిషి కిందమీదై పోయేడు. ఏమన్నా వొక సారీ, రెండుసార్లూ గసకన్నా! పోరీ నీ గోల గూల, రోజూ యిదే వరసయ్యె!

తన సాయంలో తానిలాంటి పిదపకాలపు పనులు చూసివుండలేదు ఆకాలంలో పెద్ద తలకాయ యెంతచెబితే అంతా చెలామణీ అయ్యేది కొడుకులు కిమ్మనకుండా తమ పనులు చూసుకొనేవారు, అడేమని అనటానికి జంకేవారు కాని యిదేమిటి? యీ కాలపు కుర్రకుంకలకి చిన్నా పెద్దా, మంచీ చెడ్డా, ఎలీ బలీ లేదు తమబుర్రల్లో యేది తట్టితే అదేచేస్తారు, వొకళ్ళ మాటా మంతీతో వాళ్లకి పనిలేదు

అది వుదయం కొద్దిపాటి చలిగాలి వీస్తోంది ఆకాశమంతా వల్లటి మబ్బు కౌపుక్రమ్మివుంది సూరయ్య తాత పొగచుట్ట వొకటి చుట్టి, నిప్పుముట్టించి, కాలుస్తూ, విశాలంగా, శుభ్రంగా వున్న సున్నటి గచ్చు అరుగుమీద కూచుని వున్నాడు ఆయన ఆలోచన పరిపరివిధాల పోతున్నది.

తాను పెద్ద ఆస్తిపరులు, మోతుబరి ఆసాములు మొదటనుంచీ మర్యాదగా బ్రతికిన వారు యీనాటి వరకూగూడ వొక "తెంపీ" ఒక "వాజమ్మ" చేత అలా వేలెత్తి చూపించుకొని యెరగరు ఫలానా కుటుంబమంటే గ్రామ గ్రామానా మంచిపేరువుంది. అదీగాక, తన కాలంలో రాజులాగా మండించాడు తాత సూరయ్య తాతపేరు చెబితేనే కూలీనాలీ జనం గడగడ వణికిపోయేది, గోలచేసిపిల్లలు కిక్కురు మనేవారు గాదు తాను అగవులాడే గ్రామస్తులు తనని చూసి నోరు మూసేవారు ఫలానా పని జరగాలీ అంటే-తకా-అంటే-జరిగిపోయేది

మరి యిప్పుడో? యీపని జరగటంవల్ల అందరికీ అలుసేగదా? అడ్డమైన వాడికీ లోకువేగదా? యింకా యేమన్నా పరువన్నది వుంటుందా? యింకా యేమన్నా లోకులు తమని లెక్కచేస్తారా?

అంతేగాదు గోపాల్‌రావు తండ్రి - తన అల్లుడు-ఆ వూరికి మునసబు గూడాను మరి యింట్లో యిలాంటిపనులు జరుగుతూంటే, యింకా అతడు యెలాతలెత్తుకొని తిరగ్గలడు?

అదేగాదు గోపాల్‌రావు మేనమామ - అంటే తనకొడుకు - బెజవాడలో పెద్ద డాక్టరు చాలా ఆస్తి సంపాదించాడు రెండు మేడలు - దిట్టమైనవి - వున్నాయి. వొక్కటే కూతురు అతనికి చదువుకోంటోంది చక్కని చుక్క పరాలమాట! ఆ పిల్లని తెచ్చి యీ సన్యాసికి - గోపాల్‌రావుకి - చేయ్యాలని తనతలంపు ఆ యిద్దరికీ మంచీ యీదూ జోడు కాని, యిలాంటి విధవని అతడికి తెలిస్తే, యింకా తిమకుంభం చూస్తాడా? తనమాట వింటాడా?

దానికి తగ్గట్టుగానే, కోడలు తన తమ్ముడికి కూతురు నియ్యాలని తగని పోరు పెడుతున్నది ఆ సంగతి తాతకి బాగా తెలుసు అలాంటప్పుడు యీ పరువుతక్కువ పనుల సంగతి ఆ బిడకి తెలిస్తే, యిక వెయ్యి పుకాలు వేసినా ఆ బిల్ల ఆ బంగారం - ఆ రత్నాల మెరిక - తమకు దిక్కుతుందనే ఆశవుందా? తన కొడుకే అనుకోండి అయితేమాత్రం? కొడుకు తనవాడయితే, కోడలు తనదా?

ఎటూ తేగని యీ ఆలోచనల్లో మధన పడుతున్న సూరయ్యతాత తన నోట్లోనిచుట్ట ఆరిపోయిందనే సంగతినే గమనించక, పరపరతో యింకా దాన్ని పీల్చుతూనే వున్నాడు అది ఆరిపోయిన దీపంకంపు గొడుతోంది. దూరాన ఒక కోడిపుంజు భయమాచకంగా అరుపసాగింది తాత నోట్లోంచి చుట్టతీ బైటికి విసిరేడు. ఆయనకి మనసు మనసులో లేదు ఆందోళనతో తబ్బిబ్బులయ్యేడు. ఇక ఆక్కడేమీ తోచక తిన్నగా తన కూతురువద్దకి వచ్చేడు.

దొడ్లో, పనిమనిషి అంట్లు తోముతూంటే, ఆమె గడపలో నిల్చుని అది యిది సలహాలు యిస్తూవుంది తండ్రి పాన్నుకర్ర ధ్వని విన గానే, చరచరా మధ్య గదిలో కొచ్చింది

ఆగది విశాలమైనది దానిలో నవ్వారు మంచాలూ, కుర్చీలూ వున్నాయి గోడల మీద రవివర్మ పటాలు అవీయీ వున్నాయి ఒక టేబులుమీద, పెద్ద గాజులాంపు ఒకటి వుంది

ఒంటిమీద నగల్లోనూ, సుందరటి ముఖంలో వల్లటి, కాంతులీనే కళ్ళతోనూ, పచ్చటి శరీరంతోనూ వున్న ఆమె - కమల ధగధగ మెరిసిపోతున్నది బంగారు ప్రతిమలాగా ఉన్న కూతుర్ని చూడగానే సూరయ్యతాత హృదయం సగర్వంతో వుబికి పోయింది.

వేళగాని వేళలో - యే జవారకోపో కుండా - ఆయన ఇలా లోపలికి రావటం చూసి, సూక్ష్మబుద్ధి గల కమల, ఆయనేదో మాట్లాడడానికే వచ్చాడని యిట్టే గ్రహించేసింది అందువల్ల, ఒక నవ్వారుమంచం వేసి "కూచోనాన్నా" అన్నది కాని ఆయనొక కుర్చీలో కూర్చున్నాడు కమల మంచంమీద తాను కూచున్నది

కాసేపు యెవరూ వెదిమ కదల్చలేదు దొడ్లోనుంచి పనిమనిషి తోముతున్న అంట్లు యొక్క గర్రు గర్రుమనే శబ్దం వినవస్తున్నది పక్కనే దొడ్లోవున్న చెట్లు మెల్ల మెల్లగా తలలూపటం కిటికీలోనుండా కానవస్తున్నది

కాసేపటికి సూరయ్యతాత నున్నగావున్న తన బట్టతల నిమురుకొంటూ, తలవంచుకొనే, "యెంత అమ్మాయ్?" అనడిగేడు

"యెంత యేమిటి నాన్నా?" అని ఆమె అర్థంగాక అడిగింది

"అదే అబ్బాయి యెత్తుకుపోయింది"

"యేమిటదీ?"

"మన గోపాల్రావు యెత్తుకుపోయిన సబ్బు"

"కమల అశ్చర్యపోయింది ఇంతకిముందు వరకూ, ఆసంగతి తన్పితే తప్పితే మరెవ్వరికీ తెలియదనుకొంది కాని, తండ్రికిగూడా తెలుసునని గ్రహించేసరికి ఆమె అశ్చర్యపోయింది. తాను యెవ్వరితోనూ ఆ మాట అనలేదే! తనకొడుకు తెండుమూడు రోజులముందు వూళ్లోలేనందుకు, ఆమెయిరుగుపొరుగు అమ్మలక్కలకి చుట్టాలింటికి పోయాడన చెప్పి సంతృప్తి పడింది కాని యీ సంగతి అందరికీ తెలుసుకున్నారు అనుకోలేదు

దాంతో ఆమె ముఖం చిన్నబోయింది హృదయం దడదడ మనింది.

తన కొడుకు యెక్కడికో వెళ్లిపోయి నందుకు ఆ మాతృ హృదయం కమిలీ కమిలీ పోతున్నది కాని ఆ బాధని బైటకి కానరానీ కుండా ఆమె చాలా శ్రమ పుచ్చుకొంది మామూలుగానే పని మనుషులకే పనులు చెప్పింది, కేకలు వేసింది, తాతలు తెటింది భర్తతోనూ బాగానే మాట్లాడింది, నవ్వింది, కేరింతలు గొట్టింది, అబద్ధాలాడింది; కాని, వల్లటి కేమబ్బులోని మెరుపులాగా ఆమె ముఖంలోని యేదో ఒకరేఖ, ఆమెకేదో బాధగా ఉందని, అందరికీ చెప్పక చెపుతున్నది యిది ఆమె గమనించనే లేదు తీరాతనతండ్రి అలా అడిగే సరికి తల క్రిందులై పోయింది

అయినాయిక చెప్పక తప్పదు అదిగాక, తన తండ్రి, తన తండ్రేగదా? పరాయి వ్యక్తి గాదుగదా? చెబితే మాత్రం తప్పు యేముంది?

"మాట్లాడవేం అమ్మాయ్?" ముసలాయన తిరిగి ప్రశ్నించేడు.

"నూటయాభై రూపాయలు, నాన్నా" ఆమె దడాలున అనేసింది

"నూటయాభైయ్యా? హమ్మో!" ముసలాయన ఆశ్చర్యం ప్రకటించేడు

అవునుమరి నూటయాభై రూపాయలంటే మాటలారయి మన్నానూ? యింకా ఒకయాభై కలిపితే మంచి పాడిగేదె వస్తుంది, లేదూ, పడ్డీకిచ్చుకుంటే చిలవలు పలవలుగా పెరిగిపోతుంది

కాని ఆ ఆశ్చర్యం యెక్కువ సేపుండలేదు మరు క్షణంలోనే ఆయన ముఖంలోని ముడుతలు మరింతగా ముడుచు కొన్నాయి కను బొమలు ముకుళించుకొని పోయేయి తన కన్న కూతురు-తన రక్తం-యీ రహస్యాన్ని తనకి చెప్పకుండా దాచినందుకు ముసలాడి మనస్సు బాధపడింది

లక్ష్మీకాంత మోహన్

"అయితే, అమ్మాయ్, యీ సంగతి నాతో చెప్పలేదేంటి?" అనడిగేడు దాంతో ఆమె హృదయం కలుక్కు మనింది, ముఖం చిన్నబోయింది ఆమె యే జవాబూ యివ్వలేదు కాలి బొటన వ్రేలితో ఆ గచ్చు సేల మీదరాస్తూ, నేరస్తురాలికిమల్లే, తలవంచుకొని అలానే వుండిపోయింది

ఇంతలో బయట పాచి పూడుస్తూన్న పని మనిషి-సుబ్బి-చేతిలోని చీపురుతోనే గబగబా లోనికొచ్చి, "అమ్మగారూ, అబ్బాయిగారబ్బాయి గారు!" అని రొప్పుతూ చెప్పింది కమల కళ్లు మెరిసేయి కాని మరొక రెప్పపాటులోనే మనస్సు చివుక్కుమంది అఖరికి పనిమనిషికి గూడా యీ రహస్యం తెలిసిపోయిందిగదా అనిఆమె బాధ పడింది సుబ్బిపైఆమెకి కోపం కలిగింది కాని చిగబట్టిన పెదవుల్లో తమాయించుకొని వూరుకొంది సంతోషానికి బదులుగా విచారమూ కోపమూ "దొరసాని" ముఖంలో కనపడటం చూసి, సుబ్బి తెల్లబోయి, చల్లగా బయటికి జారుకొంది

గోపాల్రావు లోనికొచ్చేడు. మాతృ హృదయం సంబరపడింది కాని ఆమె పలకరించలేదు సూరయ్య తాతమాత్రం మనుమడి ముఖంలో పశ్చాత్తాపంగానీ, బాధగాని కనపడుతుందేమోనని చూసేడు ఊహూ అదేమీ అగుపించలేదు అతని కనుబొమలూ, వెదిమలు నిర్లక్ష్యం నూదకంగా బిగబట్టి వున్నాయి వచ్చీ రావటంతోనే వీరిద్దరినీ చూసి వెనక్కు తిరగబోయేడు కాని సూరయ్య తాత "అబ్బాయ్ మాట" అని పిల్చేడు "ఆఁ యేమిటీ?" అని పేలవంగా అడిగి, గోపాల్రావు ఒక కుర్చీని పట్టుకొని, తిరస్కార సూచకంగానుంచున్నాడు

తల్లి, యిక తానక్కడి వుండటం మంచిదిగాదని దొడ్లోకి మెల్లగా వెళ్లిపోయింది

"ఒరే అబ్బాయ్ నీకీ పాడుపనులు నేర్పించేవుళ్లు?" తాత తాపీగా ప్రారంభించేడు

"యిందులో పాడు పనేముంది?" యిక లాభంలేదని తాత అసలు విషయాన్నే అందుకొన్నాడు

"ఛీ ఛీ పాడుపనిగాక యేంటిమరి? తుత్తు! యెంత తప్పు! యెంతతప్పు!! మొత్తానికిని కెవరో చెప్పే వుంటారు. లేకపోతే సుబ్బీపనులు చెయ్యావు"

"నాకెవరూ చెప్పలేదు"

"దొంగగాడిదలు - గూటికిలేనోళ్లు-అనే కంచెపుతారు వాటిని నువ్వునింపే నువ్వే చెడిపోతావు గాని, జాత్లెమన్నా చెడిపోతారా? అసలయినా, నీ కెందుకీ పొవాపాలు? నీ యంతట నువ్వు సుభ్భరంగా చదువుకొని యింటికిరాక యెందుకా పశ్చాత్తాపల్లో నువ్వు తిరిగేదీ యెచ్చే, మైవరుగూడా కెళ్లింది, నీకన్న కళ్లు నీళ్లులు చెప్పాలంట్రా?"

"నేనా? నేనుండిదొరా?" సుబ్బి ఆమితాశ్చర్య పడింది.

"అదిగాదే పిచ్చిదానా చెప్పేది వినవే ఆ డబ్బు దొంగిలించింది నువ్వేగాని మా వాడుగాదని మేము నలుగురికీ చెబుతాము ఇందువల్ల మా పరువు దక్కుతుంది నీకూ యేమీ ఫర్వాలేదు"

"దొరా, మీ ఉప్పు పులుసుదిని నేను దొంగతనం చేస్తానా?"

"అదిగాదే పిచ్చిదానా అట్లా అని మేము చెప్పతాం తెల్సిందా?"

"అయినా — దొరా — నాకు పుట్టగతు లుంటయ్యా, యీ వాడిక పడితే?"

"నీ కొచ్చిన ఫర్వా యేమీలేదు"

"నా పెనిమిటి"

"వాడికి నే చెప్పుతాగా"

"దొరా నా మాట యినండి. మా యింటోళ్లం యెన్నడూ యిట్లాంటి అపవాడిక పడలేదు దొరా"

తాతకి దాన్ని తన్నేంత కోపమొచ్చింది అయినా సమయం గాదని మింగి వూరుకున్నాడు

"మాడు నువ్వు బీదసవ్యాసివి నీ కష్టం వూరికి పేపోకు నీకు పది రూపాయలుగూడా యిస్తాను"

రూపాయల పేరెత్తేసరికి సుబ్బి కళ్లు మెరిసేయి ఆమె మనఃఫలకంలో స్థిరైన తిండీ తిప్పలులేని తన పంతానం కనపడింది కాని—యిది నీచపు పనిగాదా? యింత కళ్ళా యే గోతినో నూతినో చూసుకుంటే మంచిదికాదా?

"నా మాటవిను" తాత తనబోధ కొనసాగించేడు "చూడు చెడిపోకూకు, నీ మేలు మరిచిపోను నువ్వు పాయం చెయ్యకపోతే మా పరువు గంగలో కలిసినట్లే, బతిమాలుతున్నా"

"వద్దుదొరా మేము మాయింట బతికేవోళ్ళం తిమరు బతిమాలాలా?"

సుబ్బిమనస్సులో సంక్షోభం బైలుదేరింది ఆమె గజగజలాడింది పంజరంలోవున్న పిట్టలాగా కొట్టుకులాడింది స్వేచ్ఛకోసం

"యిగుగో మాడు యీపంగతిపిగిపా యెక్కడన్నా అశ్నానంటే"

"అయ్యో దొరా నేను అట్టాంటి మణిశినా"

"కాదనకొ యెందుకైనా మంచిదని చెప్పతున్నా"

"దొరా దొరా యీపారికి"

"ఏ యికపో తప్పదు"

తీవ్రమైన ఆవేదనతో సుబ్బి సిల్లిపోయింది యెలాగైతేనేం కుటుంబగౌరవం కాపాడబడిందిగదా అని సూరయ్య తాత సంతోషించేడు

తిరిగి తెల్లవారే పాటికి డబ్బు దొంగలించింది సుబ్బి అనీ, గోపాల్రావు గాదనీ వార్త వ్యాపించింది

"అవునమ్మా మరీ! కలవారిబిడ్డకి దొంగతనం చేసేపనేనిటి? అడిగితే బ్బుయిర్వరూ? అయినా వాది సుబ్బే" అని ఒకావిడ అన్నది

"అవునవును దాన్ని యింటోంచి వెళ్ళగొట్టక యింకావుంచా రెందుకు? తుప్పతిల దొంగలి, అసలట్లాంటి అలగాజాతివాళ్ళ సమ్మ, యింటోపనికి పెట్టుకోరాదు యెంతకైనా తెగిస్తారు యెంతపని! యెంతపని!! పాపం ఆ అబ్బాయిమీదికి పోయిందేవాడిక అంతానూ!" అని మరొకావిడ చింతిల్లిపోయింది.

"నా మాటవిను" తాత తనబోధ కొనసాగించేడు "చూడు చెడిపోకూకు, నీ మేలు మరిచిపోను నువ్వు పాయం చెయ్యకపోతే మా పరువు గంగలో కలిసినట్లే, బతిమాలుతున్నా"

"వద్దుదొరా మేము మాయింట బతికేవోళ్ళం తిమరు బతిమాలాలా?"

సుబ్బిమనస్సులో సంక్షోభం బైలుదేరింది ఆమె గజగజలాడింది పంజరంలోవున్న పిట్టలాగా కొట్టుకులాడింది స్వేచ్ఛకోసం

"యిగుగో మాడు యీపంగతిపిగిపా యెక్కడన్నా అశ్నానంటే"

"అయ్యో దొరా నేను అట్టాంటి మణిశినా"

"కాదనకొ యెందుకైనా మంచిదని చెప్పతున్నా"

"దొరా దొరా యీపారికి"

"ఏ యికపో తప్పదు"

తీవ్రమైన ఆవేదనతో సుబ్బి సిల్లిపోయింది యెలాగైతేనేం కుటుంబగౌరవం కాపాడబడిందిగదా అని సూరయ్య తాత సంతోషించేడు

తిరిగి తెల్లవారే పాటికి డబ్బు దొంగలించింది సుబ్బి అనీ, గోపాల్రావు గాదనీ వార్త వ్యాపించింది

"అవునమ్మా మరీ! కలవారిబిడ్డకి దొంగతనం చేసేపనేనిటి? అడిగితే బ్బుయిర్వరూ? అయినా వాది సుబ్బే" అని ఒకావిడ అన్నది

"అవునవును దాన్ని యింటోంచి వెళ్ళగొట్టక యింకావుంచా రెందుకు? తుప్పతిల దొంగలి, అసలట్లాంటి అలగాజాతివాళ్ళ సమ్మ, యింటోపనికి పెట్టుకోరాదు యెంతకైనా తెగిస్తారు యెంతపని! యెంతపని!! పాపం ఆ అబ్బాయిమీదికి పోయిందేవాడిక అంతానూ!" అని మరొకావిడ చింతిల్లిపోయింది.

గొప్ప స్వాతంత్ర్య దినపు ఆఫరు

ఆగస్టు 15 జాతి స్వతంత్ర దినముగా జరుపుటకు స్విస్ లివరు వాచీల మా క్రొత్త కలెక్షన్ మెంటులో మిగిలిన స్టాక్ 1950 సెప్టెంబరు 15 వరకు మిక్కిలి తగ్గింపువరలకు మా కాకాదారు అక్ష తంచెట్టుదకు విక్రయించుకొన్నాము 15 14 జూయల్ వాచీలన్నియు 5 సం బు గ్యారంటీ మిగతావి 3 సం బు గ్యారంటీ త్రతివాచీతో గ్యారంటీ వర్తిపికెట్టు అందమైన పట్టా మొకములు పెట్టె ఉచితంగా పట్లయి చేయబడును వాచీలు వి. పి. పి గా పంపబడును, ప్యాకింగు పోస్టేజి అమ్మకంపన్ను ఉచితము

ఉచిత బహుమతులు:—ఒక ప్యాకింగులో యే రెండు వాచీలకైనా ఆర్డరిస్తే ఒక అమెరికన్ ప్లాస్టిక్ టార్చిలైటుగాని గోల్డు టాపుతో ఒక అమెరికన్ పాంటెన్ పెన్‌గాని ఉచితంగా పట్లయి చేయబడును అదేమాదిరి 3 వాచీలకు ఒక గాకెట్‌వాచి 4 వాచీలకు ఒక అపీసు టేబిలు క్లాక్ పట్లయి చేయబడును



కర్వేచ్చు సైజు 8¾

క్యాటలాగు నెం		ధర రు అ
594	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	48-0
595	రోల్డు గోల్డు స్టీల్ బ్యాక్	53-0
596	20 మైక్రోన్సు గోల్డు	58-0
597	క్రోం స్టీల్‌బాక్ 17 జాయల్సు	58-0
598	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ ..	63-0
599	20 మైక్రోన్సు గోల్డు ..	68-0
642	అల్ ప్రూఫ్ పూర్తి స్టీల్ ..	98-0



సెంటర్ సెకండ్ సైజు 8¾

531	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	30-0
532	రోల్డు గోల్డు స్టీల్‌బాక్	33-0
533	పూర్తి రోల్డు గోల్డు	36-0
534	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	34-0
535	రోల్డు గోల్డు స్టీల్‌బాక్	37-0
536	పూర్తి రోల్డు గోల్డు	40-0
565	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	59-0
566	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ .	64-0
567	20 మైక్రోన్సు గోల్డు .	74-0

స్త్రీల సైజు 5¼

648	క్రోం స్టీల్‌బాక్ 5 జాయల్సు	39-0
649	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ .	42-0
650	పూర్తి రోల్డు గోల్డు	45-0
651	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	42-0
652	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ .	45-0
653	పూర్తి రోల్డు గోల్డు .	48-0
667	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ 16 జాయల్సు	61-0
669	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ 17	66-0
670	సాలిడ్ 9 క్యారట్ గోల్డుకేసు 15 .	93-0
671	సాలిడ్ 18 క్యారట్ గోల్డుకేసు 15	118-0



వాటర్ ప్రూఫ్ రేడియం డయల్ సెంటర్ సెకండ్ సైజు 10½

క్యాటలాగు నెం,		ధర రు అ
629	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	59-0
630	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ .	66-0
631	20 మైక్రోన్సు గోల్డు .	72-0
632	అల్ ప్రూఫ్ ప్లాట్ షేప్ క్రోం స్టీల్‌బాక్ 17 జాయల్సు	79-0
633	అల్ ప్రూఫ్ ఫ్లాట్‌షేప్ రోల్డు గోల్డు స్టీల్‌బాక్ ..	85-0



టానూ సైజు 6¾

561	క్రోం బాక్ 5 జాయల్సు	35-0
562	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ .	38-0
563	పూర్తి రోల్డు గోల్డు	41-0
564	క్రోం స్టీల్‌బాక్ 7 జాయల్సు	41-0
565	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ ..	44-0
566	పూర్తి రోల్డు గోల్డు .	47-0
616	క్రోం స్టీల్‌బాక్ 15 జాయల్సు	52-0
617	రోల్డు గోల్డు స్టీల్‌బాక్ ..	57-0
619	20 మైక్రోన్సు గోల్డు .	67-0

మెటాలా అలారం టేబిల్ క్లాక్ (నం 684)

681	అపీసు టేబిల్ క్లాక్ చదరం ఆకారం స్టాబ్రీ డయల్, పూర్తి క్రోం డయల్ 3½"	20/-
682	అలాంటి టేబిల్‌క్లాక్ డయల్ 4"	19/-
683	అలాంటి టేబిల్‌క్లాక్ పూర్తి క్రోం కేసు రేడియం డయల్ డయల్ 4"	21/-
684	మెటాలా అలారం టేబిల్‌క్లాక్ ఫాస్ఫోరేడియం డయల్, డయల్ 2½"	

SWISS WATCH CO.,
23, Sadashiv Lane, Post Box No 3552, BOMBAY 4.

సుఖమైన క్షౌరమునకు



కాకా షేవింగ్ సోప్
మరుసు భాగవచ్చును. మంచి వాసనకలది.
బెంగాల్ కెమికల్ కలకత్తా బొంబాయి - కాన్పూరు.
ఏజంట్లు
ఎస్ దేశాయ్ గాండర్ అండ్ కో,
41, బందరు వీధి, మదరాసు

సింథెటిక్స్
గ్రైపెలిక్స్
బిడ్డల వ్యాధులకు
ప్రత్యామ్నాయము
GRIPELIX Stockists:
STANDARD DRUG & CHEMICALS Co
131, NAINIAPPA NAICK St Madras

భోజనపు పళ్లెములు
ఫ్యాన్సీ తబుకులకు
1—8—1950 నుండి
ధరలు తగ్గింపబడినవి
ఎల్లప్పుడు కాంతిగా నుండు గ్యారంటి
సెయింట్‌లెస్ ఉక్కుపాత్రలు



ప్రతి యింటికి, హోటలుకు, శోష్టలుకు, ఆస్పత్రికి, కాంటీనలకు కావలసిన సమస్త సామగ్రి దొరకును
అందమైనవి వినను చాక ఆరోగ్యవంతమైనవి చాలకాలం మనును

శుక్ర సంజీవక

మీరు బరువుత్తగ్గి, నుండెదవ, ఆకలిలేకపోవుట, బద్ధకము అజీర్తి, తలనొప్పి తలదిమ్ము నిద్రలేకపోవుట, [illegible] పోవుట, మానసికదౌర్బల్యము, మందగొడినము, చేతులు పాదములు మంటలెత్తుట కన్నులచుట్టు నల్ల పొరలు మొదలైన చిహ్నములు పొడచూపినపుడు మీ వరములు సరిగా లేవనియు, జీవితము త్వరలోనే భారముగా తోచుననియు, "శుక్ర సంజీవక" సేవించుటకు తరుణము వచ్చినదనియు తెలిసికొనవలెను అది కండరములకు బలమునిచ్చి, వరములను ఉత్తేజపరిచి, జవసత్వములను చేకూర్చును

సాధన ఔషధాలయ

అధ్యక్ష - డాక్టర్ జోగేశ్, చంద్రమోహన్, ఎం ఏ, ఆయుర్వేదరత్న ఎస్ పి ఎస్

డక్క (లండన్) ఎం పి ఎస్ (అమెరికా) లోగడ భగ్బ్బారు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

క్రాంతిదేవ పెబ్రవరి ఇండియా పాకిస్తానులంతటను కలదు
మద్రాసు క్రాంతి : 17 ఏ క్రాడ్వే
మైసూరు క్రాంతి : 1067 శ్రీరంపేట
బెంగుళూరు సిటి క్రాంతి : సిల్వర్ జూబిలీ పార్కు రోడు
మద్రాసు రాష్ట్రము దక్షిణ ఇండియా స్టేట్సులకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు రేవల్లి గుంటూరు జిల్లా

Lula Tone
FOR CUTS, PAINS, Etc.
DHOLE & CO. BARNAGORE CALCUTTA